# ఓపెన్ చేసి వదిలి వేయడంతో - డ్రైనేజీలో పడిపోయిన బాలుడు



భీమవరం టౌన్ ,జనవరి 8 ప్రభాతవార్త :భీమవరం మత్స్యపురి రోడ్డులో గునుపూడి లోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర తిరుమల మిల్క్ బూత్ ఎదురుగా ఉన్న వీధి రోడ్డులో రిపేరు నిమిత్తం ఓపెన్ చేసిన డ్రైనేజీ మూసి వేయకుండా అలా వదిలివేయడంతో ప్రమాదాలకు నెలవుగా మారింది .వీధి ప్రారంభంలోనే డ్రైనేజీ ఉండగా వీధిలోకి వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఆటోలు రిక్షలు వెళ్లే అవకాశం లేదు. ద్విచక్ర వాహనదారులు కూడా ప్రయాణించడానికి బెంబేలెత్తి పోతున్నారు. ఉదయం సాయంత్రం పాఠశాలల వేళల్లో బాలబాలికలు డ్రైనేజీ దాటి వెళ్లలేక దూరంగా ఉన్న ఇతర మార్గాలను చూసుకోవలసి వస్తుందంటున్నారు.రెండు రోజుల క్రితం 11 సంవత్సరాల బాలుడు స్కూల్ బ్యాగ్ తో సహా డ్రైనేజీలో పడిపోవడంతో గమనించినవారు బాలుడిని రక్షంచి పైకి లాగటంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు.పిల్లలను స్కూళ్లకు పంపడానికి కూడా తల్లిదండ్రులు భయపడు తున్నారు. దగ్గరుండి మరీ పిల్లలను రోడ్డు దాటించాల్సి వస్తుందని వాపోతున్నారు. డ్రైనేజీని మూసి వేయకుండా వదిలి వేయడం పట్ల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. 15 రోజులకు పైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మునిసిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వదిలేయటాన్ని విమర్శి స్తున్నారు. తక్షణం డ్రైనేజీని మూసివేసి, వాహనాల, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించా లని కోరుతున్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# మధ్యాహ్న భోజనంలో నాణ్యతతో అమలు జరగాలి

## జె. సి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం జనవరి 8ప్రభాతవార్త :డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం కింద జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యత, రుచికరమైన భోజనాన్ని అందించాలని,నిర్దేశించిన మెనూ ప్రకారం ఎటువంటి మార్పులు లేకుండా విద్యార్థులకు సమతుల ఆహారాన్ని అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రతి నెల జిల్లా, మండల స్థాయి అధికారులు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల విద్యా బోధన, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత పరిశీలించాలని,జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిఅన్నారు. కలెక్టరేట్లో గురువారం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం – పీఎం పోషణ, జిల్లాస్థాయి స్టీరింగ్ కమ్ సమన్వయ కమిటీ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ జిల్లాలో మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరు, విద్యార్థులకు మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాలు, పాఠశాలలోని న్యూట్రి గార్డెన్స్ అభివృద్ధి, తదితర అంశాలపై సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా మధ్యాహ్నం భోజన పథకం ద్వారా ప్రతి విద్యార్థికి పోషకాహారం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో 1,383 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ప్రతి రోజూ నిర్దేశించిన ప్రమాణాల మేరకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. భోజనంలో అన్నం, పప్పు, కూరగాయలు, గుడ్డు,పాలు, రాగిజావ, చిక్కి వంటి పోషక విలువలు కలిగిన నాణ్యమైన



పదార్థాలను విద్యార్థులకు మెనూ ప్రకారం ఉండేవిధంగా అధికారులు పర్యవేక్షంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యాంసుందర్, జిల్లా సాంఘిక సంక్షమ శాఖ అధికారి ఎన్.వి.అరుణ కుమారి, బి సి సంక్షమ శాఖ అధికారి ఏవి సూరిబాబు, ఐ సి డి ఎస్ పిడి డి.శ్రీలక్ష్మ, డీఎస్ఓ ఎన్.సరోజ, ఎంఈఓలు, డిప్యూటీ ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# తోకల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పితాని

పెనుమంత్ర–ప్రభాతవార్త : మండలంలోని పోలమూరు గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, సీనియర్ సైన్‌బోర్డు ఆర్టిస్ట్, బిజెపి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తోకల రామమోహనరావు (69) స్వల్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు భూపతి రాజు రవీంద్ర రాజు తదితరులు పరామర్శించారు. మృతుడు రామ్మోహనరావు ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. గొప్ప చిత్రకరుడుగా, ఆధ్యాత్మికవేత్తగా,నాటక రంగంలోనూ, చిత్ర పరిశ్రమంలో పబ్లిసిటీ ఆర్టిస్ట్ గా మంచి పేరు సంపాదించుకున్నారని మృతుడు తోకల రామ్మోహన్ రావును కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో కడలి ప్రసాద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణా జిల్లా ఇంచార్జ్ ఉన్నమాట్ల కపర్ది, రాష్ట్ర విఆర్వోల సంఘం అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర



రాజు, రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్ అలీ జిన్నా, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఆళ్ల జానకి రామయ్య, సొసైటీ అధ్యక్షులు కండిబోయిన శ్రీనివాస్ , టిడిపి గ్రామ అధ్యక్షులు పెనుమెత్స వివేక రాఘవేంద్ర రాజు, టిడిపి మండల కార్యదర్శి గూడూరి మురళి, చిట్టూరి సత్యనారాయణ, చింతపల్లి సత్యనారాయణ గుడాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిలో ప్రథమ స్థానం సాధిస్తాం:ఎమ్మెల్యే బొలిశెట్టి.



తాడేపల్లిగూడెం, జనవరి 8 ( ప్రభాత వార్త ): అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉండేవిధంగా సమగ్ర ప్రణాళికతో శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మండలం, వల్లూరుపల్లి గ్రామంలో బుధవారం ప్రజా సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వల్లూరుపల్లి తాడేపల్లిగూడెం నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్నామని, అందరూ సహకరించాలని కోరారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం,పెంటపాడు సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ గ్రామంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని అన్నారు. రైతులకు భరోసా కలిగించే విధంగా ప్రభుత్వ రాజముద్ర తో పాస్ బుక్ లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అవినీతి లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎక్కడైనా అవినీతి జరిగిందని తెలిస్తే వెంటనే తనకి ఫోన్ చేసి తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు.గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్షతో పని చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు కేటాయించారని ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో రోడ్లు,డ్రైన్లు, తాగునీరు,విద్యుత్తు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కతీబ్ కౌసర్ భాను, ప్రభుత్వ అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.స్పెషల్ ఆఫీసర్ స్రజని మల్లికార్జున్, అధికారులతో పాటు భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, కట్టుబోయిన వెంకటలక్ష్మ, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, కిలపర్తి వెంకట్రావు, దంగేటి రామారావు, వర్తనపల్లి కాశి, వాడపల్లి సుబ్బరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, దత్తు ప్రసాద్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పేతిన గిరి, పసల కొండబాబు, మద్దిపాటి ధర్మేంద్ర, కోసుమర్తి రామ్ లక్ష్మణ్ బ్రదర్, కంచుమర్తి నాగేశ్వరరావు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతిపక్షంలో ఎన్నో పోరాటాలు చేసిన టిడిపి కార్యకర్తలు

## తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

తణుకు, జనవరి 8 ( ప్రభాత వార్త): ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సైతం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాయకులు ఎన్నో పోరాటాలు చేశారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి దురాగతాలను, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, ప్రజా ప్రతినిధుల దుర్మార్గాలను ఐదు ఏళ్లపాటు చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి నిర్వహించిన కార్యక్రమంలో బూత్ ఇన్చార్జిలుగా తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన కృషిని అభినందిస్తూ వారికి ఉత్తమ కార్యకర్తల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీలో ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కార్యకర్తల సంక్షమం కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత వ్యవస్థ కేవలం తెలుగుదేశం పార్టీకే సొంతం అని అన్నారు తణుకు నియోజవర్గంలో సుమారు మూడు వేలకు పైగా సంస్థాగత నిర్మాణంలో భాగస్వాములైన కార్యకర్తలు ఉన్నారని చెప్పారు. కుటుంబ సాధికార కార్యకర్తల నుంచి బూత్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు, మండల కమిటీలతో పాటు నియోజకవర్గంలోని వివిధ అనుబంధ విభాగాలు జిల్లా



స్థాయి, రాష్ట్రస్థాయి కమిటీల్లో వివిధ దశల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ అవకాశాలు కల్పించారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో పార్టీ పదవి అనేది ఒక గర్వకారణం అని చెప్పారు.

# ముగిసిన సంపూర్ణ పారాయణ పూర్వక హవనం

భీమవరం జనవరి 8 ప్రభాతవార్త : భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని శంకర మఠం శ్రీ శారద పీఠంలోని అమ్మవారికి సంపూర్ణ తైత్తిరియా కృష్ణ యుజుర్వేద సంపూర్ణ పారాయణ పూర్వక హవనం కార్యక్రమం గురువారంతో ముగిసింది. లోక శాంతి కోసం గత 5 రోజులుగా అమ్మవారికి ఘంటసాల సోమేశ్వర శర్మ అధ్వర్యంలో ఈమని రామచంద్ర సోమయాజి ఘనాపాటి, హైదరాబాద్ వేద మూర్తులు ఆకెళ్ళ రామ గోవింద శాస్త్రి, లక్ష్మ నారాయణ శాస్త్రిలచే సంప్రదాయ బద్ధంగా సంపూర్ణ పారాయణ పూర్వక హవనం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిందని సోమేశ్వర శర్మ తెలిపారు.



అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై జగనన్నను మళ్ళీ సిఎం చేయాలి

## - వైఎస్సార్‌సీపీ స్టేట్ ఆర్గనైజేషన్ యాక్టివిటీ సెక్రటరీ కసిరెడ్డి వజ్ర భాస్కర్‌రెడ్డి

తణుకు, జనవరి 8 (ప్రభాత వార్త) : ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలంటే జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతోనే పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ ఆర్గనైజేషన్ యాక్టివిటీ సెక్రటరీ కసిరెడ్డి వజ్ర భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తణుకు పద్మశ్రీ ఫంక్షన్ హాలులో మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అధ్యక్షతన పార్టీ సంస్థాగత విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు, సజ్జల రామకృష్ణారెడ్డి సూచనలతో తణుకు నియోజకవర్గంలో గ్రామస్థాయి వరకు కమిటీలు ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యంతో మొట్టమొదటగా నూరుశాతం పారదర్శకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీలు వేయాలనే ఉద్దేశ్యంతో కార్యాచరణ చేసినట్లు స్పష్టం చేశారు. వచ్చేనెల 10వ తేదీలోపు 8500 మందితో కమిటీలు వేసి డిజిటలైజేషన్ పూర్తిచేస్తామని, తూర్పు, పశ్చిమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సంబంధించి ఫిబ్రవరి 22వ తేదీలోపు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే 10 నియోజకవర్గాలకు సంబంధించి కడప పార్లమెంట్ పుంగనూరు, వేమూరు, మడకశిర నియోజకవర్గాల్లో ఆర్గనైజేషన్ యాక్టివిటీ కార్యక్రమాలు, రచ్చబండ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని చెప్పారు. గ్రామ స్థాయి నుంచే పరిపాలన సాగాలనే జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశ్యంతో ఈ కమిటీల నిర్ణయాలను ఆచరణలో పెడతామన్నారు. తణుకు నియోజకవర్గాన్ని రాష్ట్రానికి దశదిశ కమిటీలను రూపొందిస్తామని అన్నారు. ఆర్గనైజేషన్ యాక్టివిటీ ద్వారా పార్టీ కార్యకర్తలను పూర్తిస్థాయిలో కాపాడుకునే రీతిలో పనిచేస్తున్నట్లు చెప్పారు.

**పార్టీ బలోపేతానికే కమిటీలు..**

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేసే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కమిటీలు వేసేందుకు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కమిటీల ఏర్పాటుచేస్తున్నారని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు పద్మశ్రీ ఫంక్షన్ హాలులో పార్టీ సంస్థాగత విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్త కమిటీల్లో



భాగంగా కడప, పుంగనూరు, మడకశిర వంటి 7 నియోజకవర్గాల్లో పూర్తిచేసుకుని వజ్ర భాస్కర్‌రెడ్డి తణుకు వచ్చారని, రెండు రోజుల వ్యవధిలోనే కమిటీల ఏర్పాటు ప్రక్రియ చురుగ్గా సాగిందని అన్నారు. ఇందుకోసం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు కమిటీల ఏర్పాటుకు ఇచ్చిన సమాచారం అభినందనీయమని అన్నారు.

# సంచార వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి.

అత్తిలి /గణపవరం– జనవరి 8( ప్రభాత వార్త ):గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సరిపల్లి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ అంగన్వాడి కేంద్రం వద్ద నిర్వహించిన సంచార చికిత్స క్యాంపునకు నరసాపురం ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. సంచార చికిత్స కార్యక్రమం ఏ విధం గా నిర్వహిస్తున్నారో పరిశీలించారు. వైద్యాధికారి గర్భిణీ స్త్రీల నమోదు, యుక్త వయసు ఆడపిల్లలు,బెడ్ రైడ్డెన్ పేషెంట్స్,క్షయ వ్యాధిగ్రస్తుల డేటా ను పరిశీలించారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. 100 శాతం ప్రగతి పట్ల వైద్యాధికారి డాక్టర్.కే. ఓంకార్ నాథ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ .జే. విల్సన్ బాబు ఆరోగ్య కార్యకర్తలు ఎం. నల్లయ్య యోహాను, బి. మౌనిక పీ ఎస్ .వల్లి అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరదా ళ్ళ పాలెం లో పదునట్టం పడి పూజ.

అత్తిలి– జనవరి 8 (ప్రభాతవార్త): అత్తిలి మండలం ఊరదాళ్ళ పాలెం గ్రామానికి చెందిన కుసంపూడి శ్రీను 18 వ సారి శబరిమలై వెళుతున్న సందర్భంగా పదునెట్టం పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి హనుమంతాచార్యులు పర్యవేక్ష ణ లో వాడపల్లి శేఖర ఆచార్యలు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వైద్య ఖర్చులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక భరోసా

## ముగ్గురు పేషెంట్లకు రూ.30 వేల సహాయం పంపిణీ

పోడూరు, జనవరి 08,ప్రభాత వార్త: అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ముగ్గురు పేషెంట్లకు వసుధ ఫౌండేషన్ గురువారం ఆర్థిక సాయం అందజేసింది. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.30 వేల సహాయాన్ని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు అందించారు. ధర్భరేవు గ్రామానికి చెందిన చేకూరి నరసింహారాజుకు రూ.10 వేలు, లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన కౌరు సాయి వెంకట ప్రవీణ్‌కు రూ.10 వేలు, యలమంచిలి మండలం చించినాడ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు తెన్నేటి వెంకటేశ్వరరావుకు రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు.ఈ సహాయానికి సంబంధించిన చెక్కులను పాలకొల్లులోని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు తన నివాసం వద్ద గురువారం దర్భరేవు ఎంపీటీసీ సత్యవతితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం పొందిన లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవలో వసుధ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీటీసీ సత్యవతి పేర్కొన్నారు.



# లక్ష్యంతో చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

కైకలూరు జనవరి 8 (ప్రభాతవార్త) : విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని, ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కైకలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గురజాడ ఉదయ్ శంకర్ సూచించారు. గురువారం కైకలూరు వైవిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు మండల లీగల్ సర్వీస్ కమిటీ అథరిటీ ఆదేశాల మేరకు జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి, తల్లిదండ్రుల కలలను సాకారం చేయలన్నారు.యువత తొందరపడి ప్రేమ వివాహాలు



చేసుకొకుండా, చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ సదస్సులో న్యాయవాదులు అడ్డగర్ల రాంబాబు, పి ప్రసన్నకుమార్, దేవరపల్లి శివప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సరిత, మహిళా పోలీస్ ఎల్ స్వప్న, మండల్ లెగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాలకు రెడ్ సిగ్నల్ ,,?

మొగల్తూరు జనవరి 8 (ప్రభాతవార్త) మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ పరిధిలో పందెం రాయుళ్లకు ఎదురు దెబ్బ తగిలిందని స్థానికుల చర్చించుకుంటున్నారు వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి పర్వదినాన సంప్రదాయబద్ధంగా నిర్వహించే కోడిపందాలకు ఇప్పుడు మొగల్తూరు పంచాయతీలో రెడ్ సిగ్నల్ పడిందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి కోడిపందాలు నిర్వహించడం వల్ల ఒకవైపు మేలు జాతి కోడిపుంజులు ప్రాణాలు కోల్పోతున్నాయి మరోవైపు పందెం రాయుళ్లు మరియు వారిపై ఆధారపడ్డ అనుచరులు జేబులు ఖాళీ అవుతున్నాయి ఇతర రాష్ట్రాలనుంచి సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కోడిపందాలను తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కోడిపందాలను తిలకించేందుకు సాఫ్వేర్ హార్డ్వేర్ మెడికల్ సినీరంగ ప్రముఖులు ఈ కోడి పందాలు తిలకించేందుకు లక్షల సంఖ్యలో కోట్ల రూపాయలు తో వస్తుంటారు అయితే ఈ సంవత్సరం వారందరికీ ఎదురు దెబ్బ తగిలిందని చెప్పుకోవచ్చు మొగల్తూరు పంచాయతీ నుంచి కొందరు కోడిపందాలు నిమిత్తం స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు ఈ వ్యవహారంతో గతంలో భీమవరం మండలం వెంప గ్రామంలో ఇదే దోరని వెలుగులోకి వచ్చింది అప్పుడు హైకోర్టు వెంప గ్రామంలో సంక్రాంతి



సమయాల్లో నిర్వహించే కోడిపందాలను నిషేధిస్తూ స్టే విడుదల చేసింది ఇప్పుడు మొగల్తూరు పంచాయతీ పరిది లో ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందని కొందరు పందెం రాయుళ్ల స్థానికులు చర్చించుకుంటున్నారు.

# జూదం మద్యంతో ఆందోళన

నరసాపురం ,జనవరి 8: ప్రభాత వార్త : సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు జూదం పేకాట వంటి చెడు సంప్రదాయాలను నియంత్రించి అరికట్టాలని సిపిఎం పార్టీ బృందం స్థానిక డిఎస్పి డాక్టర్ వేద్రశ్రీ కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయమైన సంక్రాంతి పండుగలో ప్రజలందరూ ఆనందంగా ఇంటిలపాది బంధుమిత్రులు గ్రామస్తులు అందరూ కలిసి కులమతాలకు అతీతంగా ఆటపాటలతో అందరూ కలిసి జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా చెడు సాంప్రదాయమైన కోడి పందాలు, జూదం, పేకాట వంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాలలో నిర్వహించుకునేందుకు, పందాల బరెలను ఏర్పాటు చేయడం వంటి సన్నాహాలు జరుగుతున్నాయి అన్నారు, యువతను ప్రజలను సాంప్రదాయం పేరుతో తప్పు దోవ



పట్టించే వ్యక్తులపైన, పందేలు, జూదం పేకాట లను నిర్వహించి సొమ్ము చేసుకుంటున్నా వ్యక్తులపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు పొగాకు పూర్ణ పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు కోడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# పశువులమెగా వైద్య శిబిరం ప్రారంభం

మొగల్తూరు జనవరి 8 (ప్రభాతవార్త) మొగల్తూరు మండలం రామన్నపాలెం పంచాయతీ పరిధి పిప్పళ్ళ వారి తోటలో గురువారం పశువుల వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ రాయితీలను సంక్షమ పథకాలను సద్వినియోగించుకోవాలని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, పశు సంరక్షణ రంగంలో ఆధునిక వైద్య సేవలు వ్యాధి నివారణ చర్యలు పశువుల ఆరోగ్య పరిరక్షణకై రైతులకు అవగాహన కల్పించారునరసాపురం నియోజకవర్గం ప్రజలందరికీ నేను ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బందెల ఎలిషా మొగల్తూరు మండల జనసేన అధ్యక్షుడు కొల్లాటి గోపికృష్ణ మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారకరామారావు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గుబ్బల మారాజు ఆకన ఏడుకొండలు ఈ కార్యక్రమంలో లేగ



దూడల ప్రదర్శన ప్రత్యేకంగా ఆకర్షించింది, జనసేన టిడిపి బిజెపి నాయకులు గ్రామస్తులు రైతులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆర్య ప్రముఖ వైశ్యులు రత్న మోహనరావు మృతి



చాట్రాయి, జనవరి 8, ప్రభాతవార్త : ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోళ్ళ రత్న మోహన్ రావు మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అస్వస్థతతో ఉన్న మోహనరావు బుధవారం సాయంత్రం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. ప్రముఖ వ్యాపారవేత్తగా,మృది బాషి గా, సౌమ్యుడిగా ఉండే ఆయన మృతి చెందడం పై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. వివాదరహితుడిగా పేరుగాంచడంతో ఆర్యవైశ్య ప్రముఖులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చి ఆయనకు నివాళు లర్పించారు.

## ఫైర్ స్టేషన్ కోసం రెండు దశాబ్దాలుగా ఎదురుచూపులు



ప్రభాతవార్త చాట్రాయి : మండల కేంద్రమైన చాట్రాయిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని రెండు దశాబ్దాల నుండి ఈ మండల ప్రజానీకం పాలకులను వేడుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారు. నాడు ఉమ్మడి కృష్ణాజిల్లాలో చివర మండలంలో ఉ ఒడగా,నేడు ఏలూరు జిల్లాలో చివర మండలంగా చాట్రాయి ఉంది. చాట్రాయి మండలంలో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న విస్సన్నపేట నుండి అగ్నిమాపక యంత్రం రావాల్సి ఉంది. ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉ ఒడటంతో సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతలపూడి నుండి రావాల్సి ఉంది. నాడు కృష్ణాజిల్లాలో, నేడు పశ్చిమగోదావరి జిల్లాలో వెనుకబడిన మండలంగా ఉండగా చాలామంది నిరుపేదలు ఈ మండలంలో పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. ఇటీవల మండలంలోని జనార్ధనవరం, చాట్రాయి,చనుబండ తదితర గ్రామాలలో అగ్ని ప్రమాదం జరగ్గా కట్టుబట్టలు తప్ప ఏమీ మిగలలేదు. అంతేకాకుండా పశుపోషణ ఆధారంగా ఉన్న మండలం కావడంతో పశు గ్రాసం కొరకు ఎండు గడ్డిని భద్రపరుచుకుంటూ ఉంటారు. అనేక కారణాల వల్ల అగ్ని ప్రమాదం జరిగితే చుట్టుపక్కల రెండు మూడు ఇల్లుకు నష్టం కలిగే వరకు అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు రావటం కష్టంగా మారింది. దీనితో అగ్నిమాపక సిబ్బంది వచ్చే సమయానికి జరగాల్సిన నష్టం మొత్తం జరిగిపోతోంది. 2009వ సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చాట్రాయిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసేందుకు నాటి నూజివీడు సభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య తీవ్రంగా ప్రయత్నం చేశారు. ఇందుకోసం స్థల సేకరణ చేసుకోవాలని ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు రాగా అప్పటి తహసీల్దార్ ఆ కార్యాలయం వద్ద స్థలం కూడా కేటాయిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీనితో అప్పటి హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి అగ్ని మాపక కేంద్రం మంజూరు చేసినట్లు ప్రకటన చేశారు. కానీ నాటి నుండి నేటి వరకు అగ్నిమాపక కేంద్రం మంజూరైన దాఖలాలు లేవు. ప్రతి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం తప్పనిసరిగా ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ చాట్రాయి మండలానికి మాత్రం అగ్నిమాపక కేంద్రంకలగా మిగిలిపోయింది. ప్రస్తుతం నూజివీడు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్గంలో గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు గా కొనసాగుతున్నందున చాట్రాయి మండల కేంద్రానికి అగ్నిమాపక కేంద్రం మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని దీనిపై ప్రత్యేక దృష్టిసాధించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఉజ్వల కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్ సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



ఆకివీడు జనవరి 8 ప్రభాతవార్త : ఉజ్వల పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్ అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆకివీడు ఓంజేఎన్టి హెచ్.పి గ్యాస్ డీలర్ వద్ద ఉజ్వల పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు, ఇచ్చే ఉచిత గ్యాస్ కనెక్షన్ పథకంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి 50 మంది అర్హులైన లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లను అందజేశారు. రాష్ట్రాన్ని పొగరహిత రాష్ట్రంగా చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సామాన్యులకు అందుబాటులో గ్యాస్ తీసుకువచ్చాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకం ద్వారా రాయితీ ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం ద్వారా పూర్తి రాయితీతో గ్యాస్ కనెక్షన్ అందజేస్తుందని అన్నారు. లబ్ధిదారులు ఈ పథకం ద్వారా పొందిన గ్యాస్ కనెక్షన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొంతమంది గ్యాస్ సరఫరా చేసే సమయంలో వినియోగదారుల నుండి బాయ్ లు అధిక ధరలు, అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఈ రకమైన విధానం తగదని అన్నారు. ఈ సందర్భంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, తహసిల్దార్ ఫరూక్, హెచ్ పి సి ఎల్ సేల్స్ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్.ఐ ఆంజనేయులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రజలతో ఎమ్మెల్యే - ప్రజా దర్బార్ కార్యక్రమం



చింతలపూడి.. ప్రభాత వార్త : పాత చింతలపూడి గ్రామంలో నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్న స్మశాన వాటికకు ప్రహరీ గోడ, స్మశాన వాటికలో త్రాగునీటికి బోర్ ఏర్పాటు చేయాలని,అదేవిధంగా గ్రామంలో సిమెంట్ రోడ్లు పోయాలని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ వినతిపత్రం అందించారు పాత చింతలపూడి గ్రామంలో స్మశాన వాటికకు ప్రహరీ గోడ, త్రాగునీటికి బోర్ లేకపోవడంతో ఎవరైనా చనిపోతే బరియల్ చేసే సమయంలో త్రాగునీటికి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,అంతేకాకుండా ఎంతో పరమ పవిత్రంగా భావించే సమాధులకు ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులు ఆ సమాధులను తొక్కేయడంతో ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయని కాబట్టి స్మశాన వాటికకు రక్షణ కల్పించే విధంగా ప్రహరీ గోడకు,బోర్ కు నిధులను మంజూరు చేయాలని ,అదేవిధంగా మట్టి రోడ్లు కావడంతో వర్షాకాలం వస్తే మట్టి నేల చిత్తడిగా మారి ప్రయాణికులు,ప్రజలు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారని, కాబట్టి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందని, నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్ సానుకూలంగా స్పందించి, కచ్చితంగా రాబోయే రోజుల్లో నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని అనీష్ కుమార్ అన్నారు

## రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ వేగవంతం చేయాలి



భీమవరం జనవరి 8 ప్రభాతవార్త : జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, క్షత్రస్థాయిలో సమస్యలపై ఆర్డీవోలు, తహసిల్దార్లతో మండలాల వారీగా గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. విఆర్వోలు రైతుల ఇంటిఇంటికి వెళ్లి పట్టాదారు పాసుపుస్తకాలు అందించి వారితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. జనవరి 9వ తేదీ లోపుగా రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను నూరు శాతం అందించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఇందుకుగాను సచివాలయ సిబ్బందిని వినియోగించుకోవాలన్నారు. ప్రతి నెల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ ఉంటుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ బి.శివనారాయణ రెడ్డి, ఆర్డీవోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం జనరల్ సెక్రటరి రామకృష్ణను పరామర్శించిన నాలి,



జీలుగుమిల్లి, జనవరి-08, ప్రభాతవార్త: పోలవరం యాదవ సంఘం జనరల్ సెక్రటరి రామకృష్ణను పోలవరం నియోజకవర్గం అధ్యక్షులు నాలి శ్రీనివాస్ యాదవ్ గురువారం పోలవరంలో పరామర్శించారు. ఇటీవల రామకృష్ణ ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. ఈ సందర్భంగా నాలి శ్రీనివాస్ రామకృష్ణ యోగక్షమాలను తెలుసుకున్నారు. రామకృష్ణను కలిసిన వారిలో ముద్రగడ చెన్నారావు, జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు గౌర అధ్యక్షులు రాము, జీలుగుమిల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు మేకల శ్రీనివాస్, నియోజకవర్గ యాదవ సంఘం కార్యదర్శి పేరు బోయిన దామోదర్ రావు, పోలవరం నియోజకవర్గ కమిటీ సభ్యులు తోట బాలరాజు తదితరులు ఉన్నారు.

## రోడ్లపై గుంతలను పూడ్చిన కైకలూరు టౌన్ పోలీస్



కైకలూరు జనవరి 8 (ప్రభాతవార్త) :నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు టౌన్ పరిధిలో రోడ్లపై ఏర్పడిన ప్రమాదకరమైన గోతు లను గుర్తించి,సంబంధిత ఇతర శాఖల సహకారంతో పాటు ప్రజల సహకారంతో సిమెంట్ మరియు ఇసుక చిప్స్ ఉపయోగించి ఆయా ప్రాంతాల్లో గోతులను కైకలూరు టౌన్ పోలీసులు గురువారం పూడ్చారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కే. ప్రతాప్ కిషోర్, డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు,కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.వి.ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాస్ మరియు కైకలూరు టౌన్ పోలీస్ సిబ్బంది రోడ్డు ప్రమాదాల నివారణ దిశగా ముందడుగు వేశారు. ఈ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించి,ప్రజల భద్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేసిన కైకలూరు టౌన్ పోలీస్ సిబ్బంది చర్యలను స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసు లుప్రజలు కలిసి పని చేసినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## గోదాదేవికి ముత్యాల హారతులు.



ఆగిరిపల్లి జనవరి 8 ప్రభాతవార్త : స్థానిక శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మ నరసింహ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవం సందర్భంగా గురువారం 24వ పాశురం పురస్కరించుకొని అమ్మవారికి ముత్యాల హారతులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా నామము ఆకారంలో 27 దీపాలు వెలిగించి స్వామివారికి అమ్మవారికి మంచి హారతులు నక్షత్ర హారతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషబాబు గుడిపూడి రామానంతకృష్ణ వేదాంతం లీలా మనోహర్ ప్రసాద్ నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారికి సారె సమర్పణ... స్థానిక శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఉదయం శ్రీకృష్ణ భగవానుని గోదా దేవి అమ్మవారు గ్రామోత్సవం నిర్వహించి అనంతరం అమ్మవారికి మహిళలు సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రభాతవార్త బుట్టాయిగూడెం : బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వరకు సుమారు రూ.4 కోట్ల 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రోడ్డును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బుట్టాయిగూడెంఉజంగారెడ్డిగూడెం రహదారి నిర్మాణంతో ప్రజల ప్రయాణ సౌలభ్యం మరింత మెరుగుపడుతుందని, వ్యాపార మరియు వ్యవసాయ రవాణాకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, కరాటం ఉమా, కరాటం రెడ్డిబాబు, జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, గ్రీనర్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి భారీ చేరికలు అట్టహాసంగా జరిగిన కార్యక్రమం



ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెంలో తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు బడేటి చంటి పార్లమెంట్ ఎంపీ పుట్ట మహేష్ కుమార్ చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ జంగారెడ్డిగూడెం నకు చెందినప్రముఖ ఆడిటర్ దాకారపు కృష్ణ తో పాటు వైసీపీ సర్పంచులు, కౌన్సిలర్లు తో పాటు మరో 200 మంది టీడీపీ లో చేరిక కార్యక్రమానికి హాజరైన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జిల్లా టీడీపీ అధ్యక్షులు బడేటి చంటి, చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త దాకరపు కృష్ణ ,వైయస్సార్ పార్టీ 20వ వార్డు కౌన్సిలర్ కటారి వాసు ,నిమ్మలగూడెం సర్పంచ్ మణికే వెంకట లక్ష్మివైయస్సార్ రైతు సంఘం ఉపాధ్యక్షులు శీలం కృష్ణంరాజు,ప్రముఖ వ్యాపారవేత్త కోకిల ప్రసాద్ మరికొందరు ఏలూరు పార్లమెంటు సభ్యులుపుట్టా మహేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, మరియు ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగలిరోషన్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగినది ఈకార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ లోని వివిధ మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు. వివిధ గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జంగారెడ్డిగూడెం మండల పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వారిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది.

## 100 లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు



చింతలపూడి.. ప్రభాత వార్త :చింతలపూడి మండలం పంతంగలగూడెం , ఎర్రగుంటపల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా దేశావతు శ్రీనివాస రావు కు సంబంధించిన (50) లీటర్లు బెల్లపు ఊట ను ధ్వంసం చేసి (10) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకొని హీరో హోండా మోటార్ సైకిల్ సారాను రవాణా చేయుచుండగా వాహనమును అదుపులోకి తీసుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది మరియు , కటారి కోటేశ్వర రావు అని వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది!అలాగే టి.నర్సాపురం మండలం లో స్ అధికారులు మరియు సిబ్బంది కలిసి సంయుక్తంగా ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు చేయగా ఈ రోజు కృష్ణాపురం గ్రామానికి చెందిన జరబల చిన్న కేశవరావు కు సంబంధించిన (100)లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి అతను పై కేసు నమోదు చేయడమైనది!అలాగే చింతలపూడి మండలం లో అధికారులు మరియు సిబ్బంది కలిసి సంయుక్తంగా ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు చేయగా ఈ రోజు నాగిరెడ్డిగూడెంగ్రామానికి చెందిన జరబల దేశావతు బాలు కు సంబంధించిన (200)లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి అతను పై పరారీ కేసు నమోదు చేయడమైనది!ఈ దాడులు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏలూరు జి.పాండు రంగారావు,ఎన్ఫోర్స్మెంట్ ,ఏలూరు శ్రీ.సి హెచ్.అజయ్ కుమార్ సింగ్ సి.ఐ.ఆర్.సత్యవతి, భీమడోలు ఎస్.ఐ.రామస్వామి, పి.శివధర్ , చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ మరియు ఎస్ ఐ జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.

## రేలంగిలో నీటి పథకాలకు శంకుస్థాపన.

అత్తిలి /ఇరగవరం- జనవరి 8 ( ప్రభాత వార్త): తణుకు నియోజకవర్గ శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు ఇరగవరం మండలం లోని రేలంగి శివారు కేతవారిపాలెం, అంతన్నవారిపాలెం, చుక్కా వారితోట గ్రామాలలో అమరజీవి జలధార నీటి పథకాలకు శంకుస్థాపన కార్యక్రమాలు కూటమి నాయకులు నిర్వహించారు.. మాజీ జెడ్పిటిసి , టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పించడంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక వ్యక్తి శాసనసభ్యుడు రాధాకృష్ణ అని కొనియాడారు. ఇరగవరం మండలం టిడిపి అధ్యక్షులు గూడూరి నాగరాజు, గ్రామ సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కామన రాంబాబు, జనసేన అధ్యక్షులు పసుపులేటి అబ్బులు బిజెపి నాయకులు సిరిగినీడి గాంధీ, కార్యదర్సులు జట్టిబోయిన నాగేశ్వరరావు, మంగిన శ్రీనివాస్, పసుపులేటి గణేష్, మార్కెట్ డైరెక్టర్ కాశగాని రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కామన ఏడుకొండలు నాయకులు మంగిన శ్రీను పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో పలువురు చేరిక



వేలేరుపాడు, జనవరి 8, ప్రభాత వార్త : పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, గడ్డమనుగు రవికుమార్ ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలానికి చెందిన పలువురు నాయకులు (వివిధ రాజకీయ)జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. జనసేన పార్టీలో జాయిన్ అయిన వారిలో మాచర్ల వెంకటేశ్వర్లు మాచర్ల తిరుమలయ్య, మాచర్ల లక్ష్మ, శ్రీదేవి, కొమ్మినేని మోహనరావు ఉన్నారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన పార్టీ సిద్ధాంతలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలోకి రావడం జరుగుతుందని అన్నారు. పోలవరం నియోజకవర్గం లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సారథ్యంలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ, జనసేన వీర మహిళ పొడియం తులసి, ప్రధాన కార్యదర్శి పొట్ల మోహన్ దొర, క్రాంతికుమార్, షాను, సుధాకర్, సమ్మయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైకాపాను ప్రజల్లోకి తీసుకెళ్లండి



కుక్కునూరు-ప్రభాతవార్త,: బడుగు బలహీన వర్గాల కోసం పెట్టిన వైసీపీ పార్టీని గ్రామాల్లో బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరావు అన్నారు. గురువారం కుక్కునూరులో వైసీపీ మండల స్థాయి విస్తృత సమావేశం మండల అధ్యక్షులు తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధులగా నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం బాలరాజు, జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వర్రావు, జిల్లా ఇన్చార్జ్ వంక రవీంద్ర, ఏలూరు పార్లమెంట్ ఇన్చార్జ్ కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యాదర్శి జెట్టి గురునాథరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే అధికారం కోసం రాజకీయాలు కాదు అని, ప్రజల కోసం పోరాటం! సంక్షమం కోసం సంకల్పం! బలహీనుల పక్షన నిలిచే ధైర్యం అని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం ప్రజల్లోకి తీసుకెళ్లి బలోపేతం చేయాలన్నారు వారు అన్నారు గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు సర్పంచ్ రావు మీనా, జడ్పీటీసీ కుంజ నాగేశ్వర్రావు, వైస్ ఎంపీపీ. 1 గాడిద రామచంద్రం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగనవాడి కేంద్రాలను పరిశీలించిన సిడిపిఓ



చాట్రాయి, జనవరి 8, ప్రభాతవార్త :మండలంలోని పలు గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలను నూజివీడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పిల్లి విజయ కుమారి తనిఖీ చేశారు. చనుబండ సెక్టార్ లో సూరంపాలెం, చనుబండ బీసీ, చనుబండ ఎస్టి మరియు పర్వతాపురం 1,2, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలన చేసి అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు ఎత్తులను ప్రత్యేకంగా చెక్ చేసి గ్రోత్ వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ కి పలు సూచనలు ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలను మెరుగు పరచుకోవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గాయత్రి దేవి, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థికి వీల్ చైర్ అందించిన ఉపాధ్యాయులు.



ఆగిరిపల్లి జనవరి 8 ప్రభాతవార్త :ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం మోడల్ ప్రాథమిక పాఠశాల నందు ఐదో తరగతి చదువుతున్న గుంటూరు వంశీ అనే విద్యార్థి మోటార్ న్యూరో డిసీస్ అనే వ్యాధితో బాధపడుతూ ఇటీవల తీవ్ర అంగవైకల్యానికి గురై పాఠశాలకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఆ పాఠశాల హెచ్ఎం సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందరూ కలిసి గ్రామ సర్పంచ్ శేషగిరిరావు చేతుల మీదుగా విద్యార్థి తల్లి సమక్షంలో విద్యార్థికి వీల్ చైర్ ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ,ఉపాధ్యాయ సిబ్బంది మాట్లాడుతూ తీవ్ర అంగవైకల్యంతో బాధపడుతున్న విద్యార్థికి వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా జిల్లా వైద్యశాఖాధికారి వారు ఇచ్చే 15 వేల రూపాయలు పెన్షన్ అందేలా కృషి చేయాలని సర్పంచ్ ని కోరగా ఆయన తప్పకుండా విద్యార్థి పరిస్థితిని మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకువెళ్లి మెరుగైన పెన్షన్, వైద్య ఖర్చులకు సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఈ రకమైన చర్యలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని వారికి కూడా ఇతరులకు సహాయం అందించాలనే ఆలోచనలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె పద్మశ్రీ ,ఎస్.కె హసీనా బేగం ,అంకం వెంకటేశ్వరరావు, కే కోటమ్మ, విద్యార్థి తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం :రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా జంగారెడ్డి గూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్., ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు,జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్ వారి ఆధ్వర్యం లో, ఎస్ఐ వీర ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జీలుగుమిల్లి నుంచి కొయ్యల గూడెం వెళ్లే హైవేపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో,ఆ ప్రాంతంలో ఇసుక డ్రమ్ముల సహాయంతో స్పీడ్ కంట్రోలర్లు ఏర్పాటు చేసి, వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. దీని ద్వారా రహదారి ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే రహదారి ప్రమాదాల్లో యువత, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా బాధితులవుతున్నారని, హెల్మెట్ ధరించడం వల్ల అది తలకు భారం కాకుండా ప్రాణ రక్షణగా మారుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం తమ కుటుంబ భద్రతకే శ్రేయస్కరమని సూచించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి గూడెం ఎస్ఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ, "ప్రపంచానికి మీరు ఒక్కరే కాకపోయినా, మీ కుటుంబానికి మాత్రం మీరు అన్నింటికంటే ముఖ్యులు. అందువల్ల వాహనాలు నడుపుతున్నప్పుడు అతి వేగానికి దూరంగా ఉండాలి. వేగం వద్దు ప్రాణం ముద్దు' అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలకు స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ, జంగారెడ్డిగూడెం పోలీస్ సిబ్బందిని అభినందించారు.